నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




ఆదిలాబాద్ నియోజకవర్గానికి నామినేషన్ పత్రాలను ఆర్‌వోకు అందజేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి జోగు రామన్న

## ఐదో రోజు @19

- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని ఐదు నియోజకవర్గాలకు కలిపి నామినేషన్లు
- ఆదిలాబాద్ నియోజకవర్గంలో నామినేషన్ వేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి జోగు రామన్న

IV



ప్రజలకు నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్

### 'సంక్షేమం' సాగాలంటే..

# బీఆర్‌ఎస్ గెలువాలే..

..2, 4-5, 8లో

### గిరిజనేతరులు, సింగరేణి, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టుకున్నవారికి పట్టాలిస్తాం..

- చెన్నూర్‌లో చెల్లని రూపాయి.. బెల్లంపల్లిలో చెల్లుతదా..
- అమ్ముడు పోయినోడు తలమాసినోడే.. కానీ మనం కాదు.. జనం కాదు..
- కష్టపడి ఎస్పీఎంను తెరిపించినం.. సర్‌సిల్క్‌ను కూడా తెరిపిస్తాం..
- ఆషామాషీగా ఓటేస్తే ఆగమైతం.. ఆలోచించి వేస్తే న్యాయం జరుగుతది..
- ధరణి గురించి మాట్లాడే కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలి..
- కచ్చితంగా గెలిచే నాయకులు కోనప్ప, కోవ లక్ష్మి, చిన్నయ్య
- కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి 'ప్రజా ఆశీర్వాద సభ'ల్లో సీఎం కేసీఆర్

**సంక్షేమ పథకాలైన రైతుబంధు,** రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు వంటివి కొనసాగాలంటే బీఆర్‌ఎస్ గెలవాలని.. మా అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయ దుందుభి మోగించాలని గులాబీ బాస్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలు.. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో బుధవారం బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'ల్లో కేసీఆర్ ప్రసంగించారు. గిరిజనేతరులు, సింగరేణి, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టుకున్నవారికి పట్టాలిచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. అమ్ముడు పోయినోడు తలమాసినోడే.. కానీ మనం కాదు.. అని పేర్కొన్నారు. హస్తం పార్టీకి ఓటేస్తే దళారుల రాజ్యం వస్తది.. ధరణి బంగాళాఖాతంలో కలుస్తదని సూచించారు. ఆషామాషీగా ఓటేస్తే ఆగమైతం.. ఆలోచించి వేస్తే న్యాయం జరుగుతదని తెలిపారు. కష్టపడి కాగజ్‌నగర్‌లో ఎస్పీఎంను తెరిపించినం.. సర్‌సిల్క్ మిల్లును కూడా తెరిపిస్తామని మాటిచ్చారు. కచ్చితంగా గెలిచే నాయకులు కోనేరు కోనప్ప, కోవ లక్ష్మి, దుర్గం చిన్నయ్య అని, వీరికి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.

*- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)*



ఆసిఫాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

బీఆర్‌ఎస్ సిర్పూర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ అభ్యర్థులు కోనేరు కోనప్ప, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్ ప్రాంతంలోని** కుమ్రం భీం ప్రాజెక్టు కాలువకు అటవీ అనుమతులు ఇప్పించాలి. ప్రాజెక్టు మరమ్మతుల కోసం రూ. 50 కోట్లు మంజూరు చేయాలి. వట్టివాగు ప్రాజెక్టు కింద కాలువల నిర్మాణం చేపట్టాలి. ఆసిఫాబాద్ మండలంలోని గుండి వాగుపై బ్రిడ్జి ఎత్తు, పొడువు పనులు త్వరగా పూర్తి చేయించాలి. కెరమెరి మండలం లక్మపూర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

*- కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి*

**కాగజ్‌నగర్ నియోజకవర్గంలో** రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలలుగా మార్చాం. ఆ కళాశాలల్లోనే డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే 3 వేల గృహలక్ష్మి ఇండ్లు ఇచ్చారు.. మరిన్ని మంజూరు చేయాలి. అసంపూర్తిగా ఉన్న కుమ్రం భీం, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి.

*- కోనేరు కోనప్ప, సిర్పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి*

**బెల్లంపల్లి ప్రజలకు** గోదావరి నీటిని అందించాలి. బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని 12 ఎకరాల్లో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి. గిరిజనులకు గురుకుల పాఠశాల మంజూరు చేయాలి. తాండూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి. మరికొంత మందికి పోడు పట్టాలు పంపిణీ చేయాలి. కాసిపేట, నెన్నెల, వేమనపల్లి మండలాల్లో ప్రాజెక్టుల కింద కాలువలు నిర్మించాలి.

*- దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి*